# తరాల్లో అంతరాలు

ఆర్విశ్వం & కమలాకాంత్

"సుధా !"

కారు డోర్ తెరువబోతున్న సుధారాణి వెనక్కు తిరిగి చూసింది.

కృష్ణ గబగబా అడుగువేస్తూ సుధను సమీపించాడు.

'ఏమిటి కృష్ణా ? !'' అన్నది సుధ.

'ఒక హాపీ న్యూస్ !' అన్నాడు కృష్ణ ఆనందాతిరేకంతో.

'ఏమిటది ?' విస్ఫారిత నేత్రాలతో చూసింది సుధ.

'చెబుతాను... కాని యిక్కడ కాదు.'

'అబ్బ...చెప్పాదూ సస్పెన్సులో పెట్టక!'

'అయితే అలా పార్కులోకి పద. అక్కడే చెబుతాను'

సుధ హృదయంలోని ఆత్రుతలా, కృష్ణ మనసులోని సంతోషంలా కారు పరిగెత్తింది వారిద్దరిని తీసుకుని.

'ఇకనైనా చెబుతావా లేదా !' ఆతురత వ్యక్తపరుస్తూ అన్నది సుధ లాన్స్‌లో కూర్చుంటూ.

'చెబితే నాకేమిస్తావ్ !' సూటిగా సుధ కళ్ళలోకిచూస్తూ అన్నాడు కృష్ణ...

'నా హృదయం నీది. అంతకన్నా నీకేం కావాలి ?' సుధ చెక్కిళ్ళపై గులాబీలే విరిశాయి.

'పోనీలే యేమీ యివ్వద్దు !'

'అయితే యిక చెప్పేయ్ మరి !'

'నాపేరు పెట్టుకుని రాసిన నీకథకు మొదటి బహుమతి వచ్చింది'

'ఆ, నిజంగా ?' సుధ నేత్రాలు ఆనందంతో మిలమిల మెరిశాయి.

'ఇదిగో ఇంటిమేషన్ !' అంటూ టెలిగ్రాం కాగితాన్ని సుధచేతికిచ్చాడు కృష్ణ.

ఆతురతతో విప్పి ఒక్కసారి చదివింది సుధ.

'కృష్ణా ! యీరోజు నేనెంత సంతోషంగా వున్నానో చెప్పలేను' పొంగిపోతూ అన్నది సుధ.

'నాకు మాత్రం సంతోషంగా లేదా సుధా! యిప్పుడు చెప్పు ! నీ కొచ్చిన బహుమతిలో నాకెంత యిస్తావ్!' అన్నాడు కృష్ణనవ్వుతూ.

'అంతా నువ్వే తీసుకో. నాకేమీ వద్దు' అన్నది సుధ ఉత్సాహంగా.

'ఉహుఁ ... నాకు అదేమీ వద్దులే. నువ్వే కావాలి' చిలిపిగా అన్నాడు కృష్ణ.

'నేనెప్పుడూ నీ దాన్నేగా' సిగ్గుతో కుంచించుకు పోయింది సుధ.

'నిజంగానా సుధా ?'

'నన్ను పరీక్షిస్తున్నావా కృష్ణా !'

'అది కాదు సుధా' మన వివాహానికి మీ యింట్లో ఒప్పుకుంటారా అని అనుమానం'

'అదేమిటి కృష్ణా ! అలా అంటావ్ !'

'అవును సుధా. ప్రపంచంలో ఏ తల్లి తండ్రియినా తన కూతురు సుఖసంతోషాలనే కాంక్షిస్తారు కాని, తన కూతురు జీవితంలో కష్టాన్ని కోరరు. అదీ కాకుండా, కుల గోత్రాలు, అంతస్తులు యిలాంటివెన్నో వున్నయిగా మన మధ్య. యింట్లో పువ్వుల్లో పెరిగావు. నన్ను పెళ్లాడితే - ఎన్నో సాధక బాధకాలుంటయ్ ... బీదవాణ్ణి.'

'నువ్వు కూడ కథల్లోలాగా మాట్లాడుతున్నావ్ ... కుల గోత్రాలు, అంతస్తులు పాటించే రోజులేనా యివి ? మనం ఒకరికొకరం మనసులు అర్పించుకున్న తర్వాత ఏ ఆంక్షలు మనని ఏమీ చేయలేవు. నీ నుండి దూరం చేస్తే ఆ కులగోత్రాల ఆంక్షలనూ, ధనిక నిర్ధనిక అంతరాలను విడనాడతాను. నీకోసం సర్వసుఖాలనూ త్యాగం చేస్తాను'.

'ఆ త్యాగం, ఆ సంస్కారం నీ ఒక్కదానిలో వుంటే ఏం లాభం సుధా ! యీ కాలపు ప్రతి మనిషిలో వుండాలి, అప్పుడే సంఘంలో యిలాంటివాటికి స్థానం వుండదు'

'నన్నర్థం చేసుకో కృష్ణా ! నా జీవితం, నాసర్వస్వం నువ్వే నిన్ను వదిలి దూరంగా వుండలేను. నీ కోసం ఎలాంటి త్యాగమైనా చేయగలను. మన వివాహం యువతరానికి మార్గదర్శిని కావాలి. అడ్డుగోడలను ఛేదించి పాత సంప్రదాయాలకు మంగళం పాడుదాం !

◆ ◆ ◆

'అమ్మా !'

'రామ్మా లోపలికి' తలెత్తి సుధ ప్రక్కన వున్న యువకుణ్ణి చూస్తూనే సంభ్రమాశ్చర్యాలలో మునిగిపోయింది ఉమాదేవి.

'రా కృష్ణా ! మా అమ్మ... యితనేనమ్మా నా క్లాస్ మేట్ కృష్ణ ! కథలు చాల బాగా రాస్తాడు. దీపావళి కథల పోటీలో మొదటి బహుమతి కృష్ణరాసిన కథకే వచ్చిందమ్మా !' అంటూ సుధ లోపలికి వెళ్ళింది.

'అలాగా చాల సంతోషం... ఎక్కడుంటారు బాబూ ! అంది ఉమాదేవి.

'గాంధీ నగరంలోనండీ !' ఎంతో నమ్రతతో సమాధాన మిచ్చాడు.

కృష్ణ పక్కనేవున్న సోఫాలో కూర్చున్నాడు.

ఇంతలో సుధ ట్రేలో కాఫీ, బిస్కెట్లు పట్టుకొచ్చి కృష్ణ కెదురుగా వున్న బల్లపైన పెట్టింది

'ఇదేమిటి !'

'ఫరవా లేదు తీసుకో బాబూ !' అని లేచి లోనికి వెళ్ళింది ఉమాదేవి.

'భలేదానివే !' నవ్వుతూ అన్నాడు కృష్ణ

'ఎందుకు ?'

'లేకపోతే యిదంతా యేమిటి ?'

'ఉత్తకాఫీకే భయపడ్డావేమిటి పప్పన్నమూ యిది ? అని నాలిక కరుచుకున్నది సుధ.

కృష్ణ నవ్వాడు. కృష్ణ గ్రహించినట్లు తెలుసుకున్న గల గలా నవ్వింది సుధ.

'అయితే యిక వెళ్ళిరానా!' లేచాడు కృష్ణ

'అలాగే' లేచింది సుధ.

'అమ్మనడుగుతావు కదూ !'

'నాకు భయంగావుంది బాబూ !' అయినా తప్పదుగా' కృష్ణ కళ్ళల్లోకి చూస్తూ అందంగా నవ్వింది.

◆ ◆ ◆

ఉమాదేవికి కూతురు విషయంలో అంత సదభిప్రాయం కలుగలేదు. ఏమయినా సరే సుధను మందలించాలనె నిశ్చయించుకుంది.

'సుధా !' ఉమాదేవి పిలిచింది కృష్ణ వెళ్లి పోగానే.

'ఏమిటమ్మా !' తల్లి ముందుకు వచ్చి నుంచుంది సుధ. ఆమె వదనంలోపలి ఆలోచనలను బహిర్గతం చేసింది.

'ఆ అబ్బాయితొ స్నేహం నాకేం బాగుండ లేదు'

తల్లి అలా అంటుందని ఎన్నడూ వూహించని సుధ నిరుత్తరి అయింది. ఏమి చెప్పాలో ఎలా చెప్పాలో వెంటనే స్ఫురించలేదు.

'అమ్మా నువ్వు నన్ను అర్థం చేసుకోలేక పోయావు. ఇలాంటి భావాలు నీలో ఉత్పన్న మవుతాయని తెలిస్తే కృష్ణ కింత చనువు యిచ్చే దాన్ని కాదు' నెమ్మదిగా అంది.

'ఇప్పటి కయినా మించిపోయిందేమీ లేదు. యిహా అతనికి దూరంగా వుండు' ఉమాదేవి నోటినుండి కటువుగా వెలువడ్డాయి మాటలు. వణకిపోయింది సుధ ముఖం చేతుల్లో దాచుకొని తన గదిలోకి వేగంగా వెళ్ళిపోయింది.

ఉమాదేవి దీర్ఘనిశ్వాసపు సవ్వడి ఆమెకే వినబడింది.

◆ ◆ ◆

'సుధా !' వినబడనట్లే ముందుకు కదిలి వెళ్ళిపోబోయింది. సుధ.

'సుధా !'... ఆగక తప్పలేదు.

'పిలుస్తుంటేకూడ వినిపించుకోకుండా వెళ్ళిపోతున్నావే ? అన్నాడు కృష్ణ దగ్గరకు వచ్చి అనుమానంగా.

'ఏమిలేదు కృష్ణా. పరధ్యానంలో వినబడలేదు' కలవరపాటుతో అన్నది సుధ.

సుధ వదనంలో ప్రస్ఫుటమౌతున్న విషాద చ్ఛాయలను కృష్ణ గమనించకుండా ఉండలేక పోయాడు. క్షణంలో అతని మనసు ఆలోచనలకు నిలయమైపోయింది.

'అలా గార్డెనులోకెళ్ళి కూర్చుందామా' అన్నది సుధ.

'అలాగే పద'... యిద్దరూ ముందుకు సాగి పోయారు.

చాలాసేపటివరకు సుధ మోకాళ్ళపైన చుబుకాన్ని ఆనించి గడ్డి తుంచుతూ కూర్చుంది. చెక్కిళ్ళమీదుగా స్రవిస్తున్న కన్నీటిబిందువు పచ్చనిగడ్డిపైన ముత్యంలా మెరిసింది.

క్షణకాలం భీరువైపోయాడు కృష్ణ.

'ఏమిటి సుధా! ఎందుకు ఏడుస్తున్నావ్ !' ప్రశ్నించాడు.

'కృష్ణా ! మన మెక్కడికైనా దూరంగా వెళ్ళిపోదాం !'

వులిక్కిపడ్డాడు కృష్ణ. 'సుధా !... అసలేం జరిగింది. చెప్పు....' అన్నాడు ఆదుర్దాగా.

'అమ్మ మన వివాహానికి సుముఖంగాలేదు.

ఆశించని సమాధానం వినగానే కృష్ణ చలించిపోయాడు. 'అవును సుధా ! నేను ముందే చెప్పాను. మీ అమ్మ నీ సుఖ సంతోషాలను కోరే అలా చెప్పింది. ఇంతవరకు వెన్నెల బాటల్లో పయనించిన నీ జీవితం, చీకటి దారుల్లో ప్రవేశించడం నేనూ సహించ లేను. నువ్వు మీ అంతస్థుకు తగిన వరుణ్ణి వివాహం చేసుకుని జీవిత బాటను పూలమయం చేసుకుని సుఖంగా వుండాలనే నా ఆకాంక్ష. నా కోరికను కాదనకు సుధా !' అతని గళం గాద్గదిక మయింది.

'కృష్ణా! నా వివాహం నిన్ను ప్రేమించిన నాడే జరిగిపోయింది. ఇక నా జీవితానికి వివాహం లేదు' పసిపిల్లలా విలపిస్తూ వెళ్ళి పోయింది సుధ.

◆ ◆ ◆

కూతుర్ని హెచ్చరించిన తర్వాత ఉమాదేవి హృదయం ఎంతో క్షోభించిపోయింది ఆమె మనసు క్రమక్రమంగా అశాంతికి గురి కాసాగింది. చెప్పలేని వ్యథ ఏదో ఆమె అంతర్యాన్ని పిండివేస్తున్నది. తను అలా చేయ తలపింది కాదు. యిలాంటి తన క్రూరత్వానికే, రాతిలాంటి మనసుకే ఒకప్పుడు ప్రసాద్‌ను బలి చేసింది.

ప్రసాద్ ! ... కాకినాడలో తనకు క్లాస్ మేట్.

ఎర్రగా అందంగా ఆరడుగుల ఎత్తుతో మంచి పుష్టికరమైనది. ఎప్పుడూ స్నేహితుల్ని నవ్విస్తూ, కవ్విస్తూ ... చాలా 'సోషల్'గా వుండేవాడు. కాలేజీలో జరిగే ప్రతి కల్చరల్ ప్రోగ్రాంలోనూ అతనిదే పైచేయి.

ఆరోజు తను లేడీస్ రూంలో ఒంటరిగా కూర్చుని ఏదో చదువుతున్నది అంతలోనే...

'ఉమా ... ఓ ఉమా ... ఒక గుడ్ న్యూస్ ...' అంటూ పరుగెత్తుకు వచ్చినంత వేగంగా వచ్చింది విమల.

'అబ్బ ఏమిటే నీగోల. ఎప్పుడూ ఏదో ఒకటి తీసుకు వస్తావ్ మెసెంజర్‌లా' అంది తను చదువుతున్న పుస్తకం పక్కనే పెడ్తూ

'పోనీ మెసెంజర్నే అనుకో. అసలు సంగతేమిటో సాంతం వినుమరి'

'నువు చెప్పందే ఎలా వినను ?'

'ఇదిగో చెబుతున్నాగా '

'ఊఁ కానీ!'

'మన ప్రసాద్ ఫారిన్ వెళ్ళడానికి స్కాలర్ షిప్ వచ్చింది'

'ప్చ్! సంతోషించాం... నీకూ నాకూ యిందులో పొరిగిందేముంది .... అతనికి గానీ అసంతోషం అంది' తను.

'అదేమిటె ఉమా సినిక్‌లా ... అలా అంటావ్ ! ప్రసాద్ నిన్నెంతగా లైక్ చేస్తాడో తెలుసా' అంది విమల.

'చేస్తే చెయ్యొచ్చు. కాని అతనంటే నాకు ఎలాంటి ప్రత్యేకమయిన అభిమానం కానీ

నా మనసులో అతని గురించి ఎలాంటి భావమూ గానీ లేదు' అంది తను నిర్లిప్తతతో 'ఒకవేళ అతడు నిన్ను ప్రేమిస్తే ఆ తరువాత తన జీవన భాగస్వామినిగా కూడా ఎన్నుకుంటే'

'విమలా !' అరిచింది తను కోపంతో మరో సారి ఆ మాట అన్నావంటే వూరుకోను తెలుసా !... కులగోత్రాలు కూలదోసి, అంతస్థులు చూడకుండా, అతన్ని వివాహమాడి సంఘాన్ని వుద్ధరించే ఖర్మ నాకే పట్టలేదు తెలుసా. అతన్ని వివాహమాడి నలుగురిలో మా అమ్మా నాన్నలు తలెత్తుకోకుండా చేసే బుద్ధిహీనురాల్ని కాను' అన్నది తను.

విమల హేళనగా నవ్వింది. 'ఉమా !... ట్వెంటియత్ సెంచరీలో మాట్లాడాల్సిన మాటలు కావు యివి. కాలం మారింది. కాని నువ్వు యింకా సనాతనాచారాలను నీలో జీర్ణింపజేసుకున్నావేమిటి. ఇలా నువ్వు ఒకరిని నీ కన్నా తక్కువ దృష్టితో చూడడం నాకేమీ బాగోలేదు. యీ రోజు నువ్వు యింత పెద్ద చదువు చదివి లాభం ! యీ మాత్రం సంస్కారం లేనిది, ఏ కులంలో పుడితే ఏం? అతడు మాత్రం మనలా మనిషి కాడా ఏమిటి ?... నువ్వు ప్రసాద్ ప్రేమించలేకపోవచ్చు గాని అతన్ని అలా న్యూనత పరచడంలో అర్థం లేదు' అంది బాధపడ్తూ విమల.

'విమలా... నా వుద్దేశాలూ నా భావాలూ నావి. ఇది నా వ్యక్తిగత విషయం ఇందులో జోక్యం కల్గించుకునే అధికారం నీకేమాత్రం లేదు. అమూల్యమైన నీ సలహాను ఆచరణలో పెట్టలేక పోయినందుకు విచారిస్తున్నా. వెళ్ళొస్తా' అంటూ విసవిసా తన క్లాసులోకి వెళ్ళిపోయింది.

ఆ మరుసటి దినం వుదయం తను కాలేజీకి వెళ్ళి లేడీస్ రూంలో అడుగుపెట్టగానే, 'ఉమా ! ఇదిగో నీ ఉత్తరం' అంటూ నీలం రంగు కవరొకటి తన చేతికిచ్చింది నీరజ.

'ఎవరు రాసారే వుత్తరం !' అంది అరుణ తన దగ్గరకి వచ్చి.

'ఆఁ... ఎవరో బాయ్ ఫ్రెండ్ అయి వుంటాడులే. మనకెందుకు' అంది రాణి అదో విధంగా నవ్వుతూ.

తనకు చిర్రెత్తుకొచ్చింది. 'మీ కందరికీ బుద్ధి చెప్తానుండండి !' అంటూ లైబ్రరీలో ఒక వారగా కూర్చుని కవరు చింపి వుత్తరం విప్పింది. అదిలోనే వున్న సంబోధన చూడగానే కంగారు పడింది.

ఉమాదేవీ !

క్షమించాలి. యిలా మీకు తెలీకుండానే వుత్తరం రాస్తున్నందుకు ఆగ్రహం తెచ్చుకోకుండా ఆసాంతం చదవండి

వుత్తరాన్ని గబగబా చదివేసింది తను అది ప్రణయలేఖ.

ఆ జేమిటో గాని ఆ రోజు, కాలేజీ వుత్సవాల్లో స్టేజిమీద మిమ్మల్ని శకుంతలగా చూసినప్పటినుండి మీపై ఆలోచనలను మనసు తొలగించుకోలేకపోతోంది. ఏ పని చేసినా, ఏ పుస్తకం తెరచినా, ఏ వస్తువు చూచినా, మీరే, మీ సౌందర్య స్వరూపమే ప్రత్యక్షమయి నన్ను పిచ్చివాణ్ణిగా చేస్తున్నది. నా మనసు యింతగా వివశమెందుకవుతున్నదో అర్థంకావడంలేదు ' నాకు ప్రపంచమేమయినా వున్నదంటే, ప్రపంచంలో నాకేదైనా వున్నదంటే అది మీరూపంలోనే వున్నది. అంటే మీరు నవ్వుతారేమో !

తనకు ఒళ్ళంతా ముళ్ళతో పొడిచినట్లయింది. ఆ లేఖ చివర్న పేరు చూచింది... ప్రసాద్...

అంతే. వెంటనే అతని దగ్గరికి వెళ్ళింది రీడింగ్ రూంలో ఏదో చదువుకుంటున్నాడు. కుంటున్నాడు.




# శుభ వార్త

డాక్టర్లకు సాధ్యముగా వదలివేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును. కుష్టు, బొల్లి, కేన్సర్, క్షయ, పిచ్చి, నపుంసకత్వము, సంతానము లేని వారు గూడ శ్రీ యోగిగారి చికిత్సవలన సంపూర్ణ ఫలమును బడయుగలరు.

కావలసినవారికి కాయకల్ప చికిత్స చేయబడును. ఈ చికిత్స వల్ల దేహములోవున్న వ్యాధులు తొలగిపోవుటయేగాక నూతన యవ్వనము కలుగును.

వివరములు కోరువారు పోస్టుఖర్చులకు ఒకరూపాయి పంపవలయును.

అడ్రసు:

యోగాశ్రమము

P. O. పెదవాల్తేరు

విశాఖపట్టణము—3


## మనవి

కొత్త ప్రకటనలు పంపువారు ఈ క్రింది విషయములు గమనించ గోర్తాం.

అక్షరములు విడివిడిగా వ్రాయ గోర్తాం.

1 వ తేదీ పత్రికలో ప్రచురణ కాగోరు ప్రకటన 25 వ తేదీలో గాను, 15 వ తేదీ పత్రికలో ప్రచురణ కాగోరు ప్రకటన 10 వ తేదీ లోగాను పంపగోర్తాం.